RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక


సంపుటి - 01 సంచిక - 318 పేజీలు - 04 వెల - 05/- మంగళవారం 30 జూలై 2024

# నిరుపేదలందరికీ గృహాలు



ఆంధ్ర ప్రగతి అమరావతి, జులై 29: రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలు అందరికీ 2029 కల్లా శాశ్వత గృహ వసతిని కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉన్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గృహ నిర్మాణ శాఖ అధికారులతో నేడు సమీక్ష జరిగిందని, ఈ సమీక్షలో రాష్ట్రంలోని గృహ నిర్మాణ స్థితిగతులపై సుదీరంగా చర్చించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేలా పలు నిర్ణయాలు తీసుకోవడంతో పాటు లక్ష్యాలను కూడా నిర్ధేశించడం జరిగిందన్నారు. రానున్న వంద రోజుల్లో 1.25 లక్షల గృహాలు, ఏడాదిలో 8.25 లక్షల గృహ నిర్మాణాలు పూర్తిచేయాలనే లక్ష్యాన్ని నిర్ధేశించడం జరిగిందన్నారు. హైదరాబాదులోని సంజీవరెడ్డి నగర్, కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు తరహాల్లో కేంద్ర పథకాల ఆసరాతో మద్యతరగతి, దిగువ మద్య తరగతి వర్గాలకు మరియు జర్నలిస్టులకు సరసమైన ధరలకే ఇళ్లను నిర్మించాలని ఆదేశించారని, అందుకు తగ్గట్టుగా త్వరలోనే సర్వే నిర్వహించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఇకపై కొత్త లబ్దిదారులకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు స్థలం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిదన్నారు. గత ప్రభుత్వం ఇళ్ల పట్టాల కోసం భూసేకరణ జరిపి లే అవుట్లు వేయని స్థలాల్లోనూ పేదలకు 3 సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఎన్టీఆర్ ఇళ్ల లబ్దిదారుల విషయంలో పక్షపాత పూరితంగా వ్యవహరించి పూర్తి అయిన ఇళ్లకు కూడా చెల్లింపులు చేయలేదన్నారు. ఇటు వంటి బాధిత లబ్దిదారులకు వెంటనే చెల్లింపులు జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. పోలవరం ఆర్ అండ్ ఆర్ కింద ఇళ్ల నిర్మాణాన్ని గృహ నిర్మాణ శాఖకు అప్పగించే అంశంపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలిచ్చి, మౌలిక సదుపాయాలను కల్పించ లేదని, అటు వంటి లేవుట్లలో కూడా మౌలిక సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు.

మిగతా 2లో



-వంద రోజుల్లో 1.25 లక్షల గృహాలు, ఏడాదిలో 8.25 లక్షల గృహ నిర్మాణాల లక్ష్యం.

-కేంద్ర పథకాల ఆసరాతో మద్యతరగతి, దిగువ మద్య తరగతి వర్గాలకు, జర్నలిస్టులకు సరసమైన ధరలకే ఇళ్ల నిర్మాణం.

-ఇకపై కొత్త లబ్దిదారులకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు స్థలం ఇవ్వాలని నిర్ణయం.

-రాష్ట్ర గృహ నిర్మాణ , సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి.

# రాజకీయాలకు అతీతంగా

## అకడమిక్ క్యాలెండర్.!



-నాయకుల బొమ్మలు, పార్టీల రంగులు లేకుండా రూపకల్పన.

-అకడమిక్ క్యాలెండర్ ను విడుదల చేసిన మంత్రి నారా లోకేష్.

-ఆగస్టులో స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీల ఎన్నికలకు ఆదేశం.

-కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో పోస్టుల భర్తీకి మంత్రి గ్రీన్ సిగ్నల్.

2లో

# పులుల సంఖ్య పెంచే దిశగా సంరక్షణ ప్రణాళికలు సిద్ధం చేయండి.!

-టైగర్ రిజర్వ్ పరిధిలో పులుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు.

-పులుల వేట... స్మగ్లింగ్ పై కఠినంగా వ్యవహరిస్తాం.

-పులులను కాపాడితే... అవే అడవులను రక్షిస్తాయి.

-పచ్చదనం పెరిగితే పర్యావరణ సమతౌల్యం ఉంటుంది.

-అంతర్జాతీయ పులుల దినోత్సవం కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ .

2లో




# రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ.!

### - సీఎం చంద్రబాబు

### -రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖలపై సీఎం చంద్రబాబు సమీక్ష

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 29: త్వరలో రాజముద్రతో భూ యజమానులకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వనున్నట్లు సీఎం తెలిపారు. రెవెన్యూ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ప్రజల పాసు పుస్తకాలపై తన బొమ్మల కోసం 15 కోట్లు జగన్ ప్రభుత్వం తగలేసిందని ఆయన మండిపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు, ప్రజల కోరిక మేరకు రాజముద్రతో కొత్త పాసుపుస్తకాలు ఇచ్చేందుకు ప్రభుత్వ నిర్ణయించిందన్నారు. రాజముద్రతో ఉన్న పుస్తకాన్ని అధికారులు ముఖ్యమంత్రికి చూపించారు.

మిగతా 2లో



# షర్మిల ది రెండు నాల్కల ధోరణి..

## కౌంటర్ ఇచ్చిన అంబటి.!



ఆంధ్ర ప్రగతి అమరావతి జులై 29: పదే పదే జగన్ ని టార్గెట్ చేస్తూ టీడీపీ కంటే ఎక్కువగా విమర్శలు చేస్తున్న షర్మిలకు వైసీపీ నుంచి మెల్ల మెల్లగా ప్రతిఘటన పెరుగుతోంది. వైఎస్ఆర్ కుమార్తె, జగన్ సోదరి అని ఇప్పటి వరకు వైసీపీ నేతలు కాస్త కనికరం చూపించేవారు కానీ, ఇప్పుడు మాత్రం షర్మిలకు అంతే ఘాటుగా బదులిస్తున్నారు.ప్రతిపక్ష హోదా అడగడంపై జగన్ ని విమర్శిస్తూ షర్మిల వేసిన ట్వీట్ కి ఆల్రెడీ వైసీపీ నుంచి అధికారికంగా కౌంటర్ పడింది. ఇప్పుడు వైసీపీ నేతలు షర్మిలను టార్గెట్ చేస్తూ ట్వీట్లు వేస్తున్నారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు ఓ వీడియో విడుదల చేసి షర్మిల రెండు నాల్కల ధోరణిని ఎండగట్టారు.కాంగ్రెస్ లో చేరక ముందు, కాంగ్రెస్ లో చేరిన తర్వాత, షర్మిల ఎలా మాటలు మార్చారో వినండి అంటూ ఆమె పాత వీడియోని బయటపెట్టారు అంబటి రాంబాబు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ పెట్టిన సమయంలో షర్మిల, కాంగ్రెస్ పై తీవ్ర విమర్శలు చేసేవారు. తన తండ్రిని ఆ పార్టీ అవమానించిందని, ఆయన మరణించిన తర్వాత ఆయన పేరుని ఎఫ్ఐఆర్ లో చేర్చిందని అన్నారు షర్మిల. అలాంటి కాంగ్రెస్ కి ఎందుకు ఓటెయ్యాలని ఆమె ప్రశ్నించారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.పార్టీ మారండి, రాష్ట్రం మారండి, కానీ మాట మాత్రం మార్చకండి! అంటూ సూటిగా, స్పష్టంగా షర్మిల వైఖరిని ఎండగట్టారు మాజీ మంత్రి అంబటి రాంబాబు. వైఎస్సార్టీపీలో ఉన్నప్పుడు షర్మిల కాంగ్రెస్ ని తిట్టిపోశారు, తన తండ్రి పేరుని నాశనం చేయడానికి ఆ పార్టీ ప్రయత్నించిందన్నారు. చివరకు ఆ కాంగ్రెస్ లోనే చేరిన ఆమె, వైసీపీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు, జగన్ ని టార్గెట్ చేస్తున్నారు. షర్మిల వ్యాఖ్యలు ఆమెకే పూర్తిగా రివర్స్ అవుతున్నాయని అంటున్నారు నెటిజన్లు.

# అసెంబ్లీకి వెళ్లి పోరాడడం మీకు చేతకాదు

: జగన్ పై షర్మిల ఫైర్.!

-షర్మిలను విమర్శిస్తూ వైసీపీ ట్వీట్... ఘాటైన విమర్శలతో రిప్లయ్ ఇచ్చిన షర్మిల.

-అందుకే మిమ్మల్ని అద్దంలో చూసుకోమని చెప్పింది అంటూ వ్యాఖ్యలు.

-జగన్ అసెంబ్లీకి వెళ్లకపోవడం తప్పు అని పునరుద్ఘాటన.

-మీకు మీడియా పాయింటే ఎక్కువ అంటూ వ్యంగ్యం.

4లో



# అసమర్థ ప్రధాని మోదీపై పొగడ్తలా..?

**-చంద్రబాబు, జగన్‌ల ప్రకటనలతో ప్రజల్లో గందరగోళం.**

**-రాష్ట్రంలో భూముల అన్యాక్రాంతంపై విచారణ జరిపించండి.**

**-ఆర్థిక పరిస్థితి, జరుగుతున్న పరిణామాలపై అఖిలపక్షం ఏర్పాటు చేయండి.**

**-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ.**



ఆంధ్ర ప్రగతి విజయవాడ జూలై 29:
దేశాన్ని అన్ని రంగాల్లో దివాళా తీయించిన అసమర్ధుడైన ప్రధాని మోదీని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేళ్ల మోదీ కష్టాన్ని శ్రమను నేడు దేశం వినియోగించుకుంటుందంటూ పొగడటాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తీవ్రంగా ఖండించారు.
స్థానిక దాసరి భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అక్కినేని వనజతో కలిసి ఆయన మాట్లాడారు. ఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయని విధంగా చంద్రబాబు మోదీని అభినందిస్తూ దేశం అభివృద్ధి చెందుతున్నట్లు ప్రపంచంలో గుర్తింపు వచ్చిందని, ఆర్థికంగా ఇతర దేశాలతో పోటీ పడుతున్నామని, జాతీ ముందుకు పోతుందంటూ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. వ్యవసాయ ప్రధానమైన దేశంలో ప్రభుత్వం ప్రకటించిన లెక్కల ప్రకారం ఈ పదేళ్లలో లక్షా ఇరవై వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. రైతులు అప్పులపాల్కె పదే పదే రోడ్డులపైకి వచ్చి ఉద్యమాలు చేస్తున్నారని చెప్పారు. నిరుద్యోగం 45ఏళ్ల రికార్డు స్థాయిలో పెరిగిందని బడ్జెట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రస్తావించారని పేర్కొన్నారు. దేశంలో 40 శాతం మంది పట్టభద్రులకు ఉద్యోగాలు లేవని, ఉద్యోగాలు చేస్తున్న వారిలో కూడా కేవలం 20.9 శాతం మందికి మాత్రమే సక్రమంగా జీతాలు అందుతున్నాయన్నారు. మోదీ దేశంలో మౌలిక సమస్యలను పరిష్కరించలేదని, ధరలు తగ్గించలేదని, నల్లధనాన్ని వెనక్కు తీసుకురాలేదని గుర్తు చేశారు. మోదీకి వ్యతిరేకంగా మాట్లాడినందుకు ఢల్లీ సీఎం కేజ్రీవాల్‌ను, గతంలో జార?ండ్ సీఎం హిమంత్ సొరెన్‌ను జైల్లో పెట్టారని, ప్రజాస్వామ్యాన్ని కూలీ చేస్తున్నారని, ప్రతిపక్షాలను బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. పేదరికంలో భారతదేశం ప్రపంచంలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశంలోనే తాను సీనియర్ రాజకీయ నాయకుడని పదేపదే చెపుతున్న చంద్రబాబు పదేళ్లలో దేశం ఎలా అభివృద్ధి చెందిందో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు, నితీష్‌కుమార్ వంటి సీనియర్ నేతల వల్లే దేశానికి నష్టం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో వీరిద్దరూ మోదీతో జతకట్టి మూడోసారి మోదీని ప్రధానిని చేశారన్నారు. చంద్రబాబు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేయవద్దని హితవు పలికారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, టీడీపీ నేతలు, ప్రతిపక్ష పార్టీ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు చేస్తున్న ప్రకటనలో ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అసెంబ్లీలో చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేస్తూ రాష్ట్రానికి రూ.9,74,000 కోట్లు అప్పు ఉందని ప్రకటించారన్నారు. టీడీపీకి చెందిన మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు రాష్ట్రంలో 14లక్షల కోట్లు అప్పుందన్నారు. ఈ రెండు లెక్కలతో విభేదిస్తూ జగన్ రాష్ట్రానికి రూ.7,48,000 కోట్లు ఉందని ప్రకటించారన్నారు. వైసీపీకి చెందిన మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మరో లెక్క చెప్పారని వీటిన్నింటితో రాష్ట్ర ప్రజలు గందరగోళానికి గురైయ్యారని పేర్కొన్నారు. కేంద్రం అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.15వేల కోట్లు గ్రాంట్‌గా ఇచ్చిందా? రుణంగా ఇచ్చిందా? అనేది స్పష్టత లేదన్నారు. గ్రాంట్‌గా ఇవ్వాలని మోదీని చంద్రబాబు అగడలేకపోతున్నారని చెప్పారు. వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాకికి ఏమి ఇస్తారో కేంద్రం చెప్పలేదన్నారు. ఈ అంశాలపై సీనియర్ పాత్రికేయులు, ఆర్థిక వేత్తలు తడబడుతున్నారని చెప్పారు. ప్రపంచ బ్యాంకు నుంచి రుణం ఇప్పించటానికి మోదీ గ్యారెంటీ అవసరం లేదని ప్రపంచ బ్యాంకు నుంచి అప్పు తెచ్చుకోగల సామర్థ్యం చంద్రబాబుకు ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, జరుగుతున్న పరిణామాలపై సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసిన మీడియా ముఖంగా వాస్తవాలు వెల్లడిరచాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా భూ మాఫియా వేళ్లూనుకుందన్నారు. మదనపల్లెలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో రికార్డులు దహనం చేయటం, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ, డీజీపీలు అక్కడకు వెళ్లంతో ప్రాధాన్యత వచ్చిందన్నారు. మదనపల్లెలో వెయ్యి ఎకరాల పేదల భూములు అక్రమణకు గురైయ్యాయని చెప్పారు. బద్వేలులో 30 వేల ఎకరాల భూములను వైసీపీ నాయకులు కబ్జా చేశారన్నారు. భూ దందాలకు వ్యతిరేకంగా బద్వేలులో సీపీఐ, సీపీఎంల ఆధ్వర్యంలో ధర్నా చేయటం జరిగిందన్నారు. వైఎస్సార్ జిల్లాలో లక్షా ఇరవై వేల ఎకరాల భూములు అన్యాక్రాంతం అయినట్లు తెలిపారు. రాష్ట్రంలో భూ కబ్జాలు, అన్యాక్రాంతమైన భూములు, భూ దందాలపై సీనియర్ ఐఏఎస్ అధికారితో సమగ్ర విచారణ చేయించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 31వ తేదిన ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి తమ వద్దను భూ అక్రమాల వివరాలను అందించనున్నట్లు వివరించారు.

# పులుల సంఖ్య పెంచే దిశగా సంరక్షణ ప్రణాళికలు సిద్ధం చేయండి.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 29:
అడవిలో ఉండే పులులను కాపాడితే అవే అడవులను రక్షిస్తాయి, తద్వారా పచ్చదనం పెరిగితే పర్యావరణ సమతౌల్యం ఉంటుంది అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని టైగర్ రిజర్వ్ పరిధిలో పులుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. పులుల సంఖ్య పెంచే దిశగా సంరక్షణ ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. గ్లోబల్ టైగర్ డే సందర్భంగా సోమవారం ఉదయం మంగళగిరిలోని అరణ్య భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్లోబల్ టైగర్ డే పోస్టర్ విడుదల చేశారు. బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) ఏర్పాటు చేసిన టైగర్స్ ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు. వైల్డ్ లైఫ్ ఫోటోగ్రఫీ హాబీ కలిగిన బేబీ నాయన, ఆయన మిత్రులు దేశంలోని జాతీయ పార్కులు, టైగర్ సఫారీల్లో తీసిన పులుల ఫోటోలను అక్కడ ప్రదర్శించారు. రాష్ట్రంలో పులుల సంఖ్య, అభయారణ్యంలో తీసుకోవలసిన భద్రత చర్యలపై పవన్ కళ్యాణ్ సమీక్షించారు.
ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "భారతీయ సంస్కృతిలో ప్రతి ప్రాణి వసుధైక కుటుంబంలోకే వస్తుంది. అడవులు మన సంస్కృతిలో భాగం. అక్కడుండే ప్రాణులు కూడా మనకు ఎంతో అవసరం. వాటి సంరక్షణ బాధ్యతలు మనమే తీసుకోవాలి. దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు జీ20 సమయంలో వసుధైక కుటుంబం గురించి చెబుతూ ప్రకృతిలో భాగమైన చెట్లు, జంతుజాలం, క్రిమికీటకాలు.. అన్నీ వసుధైక కుటుంబంలో భాగమే అన్నారు. వాటిని కూడా మనం కాపాడుకోవాలి. అటవీశాఖా మంత్రిగా రాష్ట్రంలోని అటవీ సంపద, వన్యప్రాణుల రక్షణకు పూర్తిగా నేను కట్టుబడి ఉన్నాను. అధికారులు సైతం ఇదే లక్ష్యంతో పని చేయాలి. వారికి ఈ విషయంలో నా నుంచి పూర్తి సహకారం లభిస్తుంది. ప్రకృతితో కలసి బతకాలి అన్నది విశ్వమానవ సిద్ధాంతం. అలాంటి ప్రకృతిలో భాగమైన అడవులను వివిధ రకాలుగా వినాశనం చేస్తూ మనిషి తన రోజువారీ జీవితం గడుపుతున్నాడు. దీనికి ఎక్కడో దగ్గర ఫుల్ స్టాప్ పడాలి. అడవుల విధ్వంసం అనేది ఆగాలి. అరణ్యాల్లో బతికే వన్యప్రాణులు, వాటి రక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలి. అక్రమంగా పులుల్ని వేటాడే వారిపైనా, స్మగ్లింగ్ కి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ౖ నా ఇంటి ఆవరణనే చిన్నపాటి అడవిగా మార్చాను.ఇక్కడ ఒక విషయం చెప్పాలి... నా చిన్నతనంలో ఒంగోలులో ఉన్నప్పుడు మా వీధిలోకి ఒక పంగోలిన్ ను అందరూ కలిసి కొట్టేశారు. అది ప్రమాదకరమా అని అడిగితే మాకూ తెలియదు.. ఏమైనా చేస్తుందేమోనని భయంతో కొట్టేశామన్నారు. వన్యప్రాణులపై ముందుగా భయంతోనే హాని తలపెడతారు. వన్య ప్రాణి పరిరక్షణ చట్టం, అటవీ పరిరక్షణ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలి. వసుధైక కుటుంబం అంటే మనుషులతోపాటు పశు పక్షాదులు, చెట్లు, జంతువులు కూడా ఉండాలి. నేను రాజకీయ నాయకుడి కంటే ముందు ప్రకృతి సంరక్షకుడిని. నా ఫాం హౌస్ లో నేను ఎటువంటి క్రిమి సంహారక మందులు వాడకుండా సహజంగా పెరిగే మొక్కలు, చెట్లు, కీటకాలు పెరిగేలా చర్యలు తీసుకున్నాను. దీనివల్ల అనేక పక్షులు అక్కడికి వచ్చి చేరాయి. దీని కోసం మనం పెద్దగా ఏమీ చేయక్కర్లేదు. ఉన్నంతలో సంరక్షణ చర్యలు చేపడితే చాలు. హైదరాబాద్ లో నేను ఉండే 1400 చదరపు గజాల ఇంటి ఆవరణలోనూ సహజంగా పెరిగే ఏర్పాటు చేస్తే చిన్నపాటి అడవిలా తయారైంది. ఇప్పుడు అక్కడ అరుదైన పక్షులు కూడా అప్పుడప్పుడూ కనిపిస్తున్నాయి.
ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీమన్ కీ బాత్ లో పులుల సంరక్షణ గురించి చెబుతూ నల్లమల అడవుల్లో చెంచులు టైగర్ ట్రాకర్స్ గా ఉన్నారనీ, అక్కడ వన్యప్రాణుల సమాచారం అందించడంతో పాటూ అక్రమాలు జరగకుండా నిఘా ఉంచుతారని ఆనందం కలిగించింది.పెద్ద పులుల సంఖ్యను పెంచేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటాము. నల్లమల, శ్రీశైలం నుంచి శేషాచలం వరకు ప్రత్యేక కారిడార్ ఏర్పాటు చేసి అడవులను పెంచేందుకు కృషి చేస్తాము. టైగర్ రిజర్వ్ పరిధిలో ఉన్న పులుల సంరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుందాం. వేటగాళ్లను ఉపేక్షించవద్దు. అటవీ ప్రాంతాల్లో స్థానికులకు జంతుజాలం ఆవశ్యకతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలి. అదే విధంగా శ్రీశైలం క్షేత్ర పరిసరాల్లోని అడవుల్లో ప్లాస్టిక్ వినియోగం పెరుగుతోందని అధికారులు నా దృష్టికి తీసుకువచ్చారు. పర్యావరణహితమైన ఆధ్యాత్మిక యాత్రలు చేసేలా భక్తులకు అవగాహన కల్పించాలి" అన్నారు. ప్రకృతి పరిరక్షణకు ఉద్యోగులు చేస్తున్న కృషిని అభినందిస్తూ రస్కిన్ బాండ్ రాసిన కవితను చదివి వినిపించారు. పీసీసీఎఫ్ (హెచ్.ఓ.ఎఫ్.ఎఫ్.) శ్రీ చిరంజీవి చౌదరికి 'సీక్రెట్ నెట్వర్క్ ఆఫ్ నేచర్' అనే పుస్తకాన్ని పవన్ కళ్యాణ్ గారు బహూకరించారు. బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, అటవీశాఖ ఉన్నతాధికారులు ఎ.కె.నాయక్, ఖజూరియా, సుమన్, శ్రీమతి రేవతి, రాహుల్ పాండే, శ్రీమతి శాంతిప్రియ పాండే, శ్రీ శరవణన్ తదితరులు పాల్గొన్నారు.

## మహానంది గ్రామ ప్రజలను

# బెంబేలెత్తిస్తున్న చిరుత పులి

**-ప్రాణహాని ఏదైనా జరిగితే నంద్యాల అటవీ శాఖ రేంజర్ దే బాధ్యత- గ్రామస్తులు.**



ఆంధ్ర ప్రగతి మహానంది జులై 29:
నంద్యాల జిల్లా మహానంది మండలంలో పార్వతీపురం ఈశ్వర్ నగర్ కాలనీలలో గ్రామస్తులకు ప్రతిరోజు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న చిరుత పులి. సంబంధిత అధికారులకు ఏదైనా చర్యలు తీసుకోండని గ్రామస్తులు మొరపెట్టుకుంటున్న, అధికారుల సమాధానం మాత్రం ఎవరిదో ఒక ప్రాణం పోతే గాని చర్యలు తీసుకోలేం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు అని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రతిరోజు గ్రామస్తుల ఇళ్ల దగ్గర ఉంటున్న మేకలు,కుక్కలు, పందులు వాటిని ప్రతిరోజు ఎత్తుకెళ్లి పోతుందని చెప్తున్నా కూడా అటవీ శాఖ అధికారులు మీకేం జరగలేదు కదా మీకు ఏదైనా జరుగుతే చెప్పండి అని వెటకారంగా మాట్లాడుతున్నారని అధికారులపై గ్రామస్తులు మండిపడుతున్నారు. ముఖ్యంగా ఉన్నత స్థాయిలో ఉన్నటువంటి ఓ అధికారి ఇలా విడ్డూరంగా మాట్లాడడం పలు విమర్శలకు తావితీస్తుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకుంటారని మహానంది గ్రామ ప్రజలు విన్నవించుకుంటున్నారు.

# నిరుపేదలందరికీ గృహాలు

*(మొదటి పేజీ తరువాయి)*

2014-19 మరియు 2019-24 మధ్య పోల్చితే గృహనిర్మాణ పథకంలో గత ప్రభుత్వ హయాంలో 9 నుండి 10 వేల కోట్ల వరకూ పేదలకు అన్యాయం జరిగిందని, పేదల ప్రభుత్వం అని చెప్పుకున్న వైసిపి ప్రభుత్వం ఆర్థిక లాభాన్ని పేదవారికి అందకుండా చేసిందన్నారు. నా ఎస్సీ, ఎస్టీ, బిసి అని చెప్పుకునే గత ముఖ్యమంత్రి వారికి కూడా ఎలాంటి అదనపు లబ్దిలేకుండా చేశారన్నారు. 2014-19 మధ్య కాలంలో యూనిట్ ఖరీదు రెండున్నర లక్షలతో పాటు ఎస్సీ, ఎస్టీలకు అదనంగా రూ.50 లక్షల నుండి రూ.1.00 లక్షల వరకూ లబ్దిచేకూర్చడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో రూ.4.00 లక్షల యూనిట్ కాస్టుతో ఇళ్లను వచ్చే ఏడాది మార్చి నుండి మంజూరు చేయడం జరుగుతుందని ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన వారిని గుర్తించి లబ్దిచేకూర్చేందుకు త్వరలోనే సర్వే కూడా చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ పి.ఎం.ఏ.వై. పథకం ఆసరాతో చేపట్టిన గృహాల్లో ఇంకా 8 లక్షల గృహాలు ప్రగతిలో ఉన్నాయని, వాటి కూడా తమ ప్రభుత్వం పూర్తిచేయనున్నట్లు మంత్రి తెలిపారు. పిఎంఏవై 2.0 ప్రకారం కొత్తగా లబ్దిదారులను ఎంపిక చేసి ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కోర్టు కేసుల్లో ఉండి ఇళ్లు నిర్మించుకోవడానికి అవకాశం లేని చోట, సంబందిత లబ్దిదారులకు ఇళ్లు ఇచ్చే అవకాశం కొత్త పథకంలో ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు.

# రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ.!

*(మొదటి పేజీ తరువాయి)*

క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆస్తి వివరాలు, ఆ ఆస్తి అడ్రస్ వద్దకు తీసుకువెళ్లే మ్యాప్ కూడా వచ్చేలా ఏర్పాటు చేశారు. రీ సర్వే పేరుతో పొలాల సర్వేకి గత ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేసిందని తెలిపారు. సరిహద్దు రాళ్లపైనా తన బొమ్మలు ఉండాలన్న నాటి సీఎం జగన్ కోరిక తీర్చేందుకు 650 కోట్లు నాటి ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. కేంద్రం చెప్పిన రీ సర్వేలో ఎక్కడా రాళ్లు పాతమని చెప్పకపోయినా తన బొమ్మల కోసం జగన్ గ్రానైట్ రాళ్లు సిద్ధం చేశారు.జగన్ బొమ్మ ఉన్న 77 లక్షల గ్రానైట్ రాళ్లను ఏమి చేయాలి అనేదానిపై ప్రభుత్వ కసరత్తు చేస్తోంది. ఆ రాళ్లపై బొమ్మలు చెరపడానికి మరో 15 కోట్లు ఖర్చు అవుతుందని తాత్కాలికంగా అంచనా వేశారు. జగన్ బొమ్మల పిచ్చి వల్ల మొత్తంగా 700 కోట్ల వరకు ప్రజా సొమ్ము వృథా అయ్యింది. ఆ గ్రానైట్ రాళ్లను ఎలా ఉపయోగించుకోవచ్చు, వాటితో ఏం చెయ్యవచ్చో చూడమని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖలో పరిస్థితులు, మదనపల్లి ఫైల్స్ దగ్దం ఘటన లాంటివి జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. గత 5 ఏళ్లలో రెవెన్యూ శాఖలో తీసుకువచ్చిన చట్టాలు, అవి దుర్వినియోగం అయిన తీరుపై చర్చించారు.సంస్కరణల పేరుతో కొత్త చట్టాలు తెచ్చి అక్రమాలకు పాల్పడిన విధానంపై సమీక్షించారు. పెరిగిన భూ వివాదాల నేపథ్యంలో ప్రజలకు సమస్యలకు పరిష్కారం కోసం తీసుకురావాల్సిన చర్యలపై చర్చించారు. ల్యాండ్ గ్రాబింగ్?ను అరికట్టడానికి కొత్త చట్టాలు తేవాల్సిన అవసరం ఉందా, ఎటువంటి కొత్త చట్టాలు తేవాలి అనే అంశంపైనా చర్చ జరిగింది. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీపై సమావేశంలో ప్రస్తావించిన చంద్రబాబు, భూ యజమానులకిచ్చే పట్టాదారు పాస్ పుస్తకాలపై ప్రభుత్వ రాజముద్ర ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. పార్టీల రంగులు, నేతల ఫొటోలు ఉండకూడదన్నారు. తాము రూపొందించిన పట్టాదారు పాసు పుస్తకం నమూనాను అధికారులు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా, దానిలో కొన్ని మార్పులను సూచించారు. పట్టాదారు పాసు పుస్తకం చూడగానే రైతులకు భరోసా కలిగేలా ఉండాలన్నారు.

# రాజకీయాలకు అతీతంగా అకడమిక్ క్యాలెండర్.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 29: రాష్ట్రంలో పాఠశాల విద్యాశాఖకు సంబంధించిన 2024-25 అకడమిక్ క్యాలెండర్ ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం విడుదల చేశారు. గతానికి భిన్నంగా ముఖ్యమంత్రి, మంత్రి ఫోటోలు లేకుండా రాజకీయాలకు అతీతంగా స్కూల్ అకడమిక్ క్యాలెండర్ ను రూపొందించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్య శాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యాలయాలు రాజకీయాలకు అతీతంగా ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, ఎటువంటి రాజకీయ జోక్యాన్ని అనుమతించబోమని స్పష్టం చేశారు. టీచర్లు, విద్యార్థులకు ఇచ్చే శిక్షణ దీపికల్లో సైతం మంత్రి సందేశం, ఫోటోలు, పార్టీ రంగులు ఉండరాదని ఆదేశించారు. స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీల పదవీకాలం జులైతో పూర్తయినందున ఆగస్టులో మేనేజ్ మెంట్ కమిటీల ఎన్నికలు పూర్తిచేయాలని అన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత, మౌలిక సదుపాయాల మెరుగుదల పర్యవేక్షణ బాధ్యతను పేరెంట్స్ కమిటీలకు అప్పగించాలని సూచించారు. ప్రభుత్వ స్కూళ్లలో టాయ్ లెట్స్ నిర్వహణ మెరుగుపర్చాలని, ఇందుకు అవసరమైన కెమికల్స్, ఉపకరణాల కొనుగోలుకు తక్షణమే టెండర్లు పిలవాలని ఆదేశించారు. సిబిఎస్ఇ స్కూళ్ల పనితీరుపై సుదీర్ఘంగా చర్చించిన మంత్రి లోకేష్ త్వరలో తదుపరి రూట్ మ్యాప్ ప్రకటిస్తామని చెప్పారు. కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన మంత్రి లోకేష్, విధివిధానాలు ఖరారు చేయాల్సిందిగా సూచించారు. సమావేశంలో స్కూల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి కోన శశిధర్, డైరక్టర్ విజయరామరాజు, రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ డైరక్టర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 30 జూలై 2024

## ఘనంగా ముగిసిన రాష్ట్రా స్థాయి (సబ్ జూనియర్)
# జంప్ రోప్ స్పోర్ట్స్ చాంపియన్‌షిప్ పోటీలు

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 29:
నంద్యాల నంద్యాలలోని ప్రథమ నందీశ్వర స్వామి దేవస్థానంలోఈ నెల జులై 27,28 వ తేదీ లలో 5 వ రాష్ట్రా స్థాయి సబ్ జూనియర్ జంప్ రోప్ ముగింపు పోటీలు జరుగగా ఈ పోటీలకు సభ అధ్యక్షులుగా నిమ్మకాయల సుధాకర్ వ్యవహరించారు.
ఈ కార్యక్రమానికి క్రీడాకారులు రాష్ట్ర నలుమూలల నుండి 600 మంది పాల్గొనగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరుక్ , రామకృష్ణా విద్యాసంస్థలు మరియు క్రీడాభారతి రాయలసీమ జోనల్అధ్యక్షులు రామకృష్ణా రెడ్డి , శాంతినికేతన్ విద్యాసంస్థలు అధినేత క్రీడాభారతి నంద్యాల జిల్లా అధ్యక్షులు సుధాకర్, ఏపీ. శాప్ రాష్ట్రా అధ్యక్షులు క్రీడాభారతి ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల సుధాకర్ , నంద్యాల జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సి వి చలంబాబు, రాష్ట్రా జంప్ రోప్ చైర్మన్, అధ్యక్ష కార్యదర్శులు వరుసగా రాజా, రమణ ,సుబ్బయ్యలు మరియు నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమేష్ పక్కిరయ్య ,వివిధ జిల్లా ల కార్యదర్శిలు , ట్రైనర్స్,వీటిలో దాతలు డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ సుబ్బారావు, గోపాల్ రెడ్డి, నిర్వణ కమిటీ సభ్యులు వైవి రమణ పివి సుబ్బారెడ్డి గోపి మహేశ్వరి, బిందు మొదలగు సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. వివిధ జిల్లా నుండి వచ్చిన జంప్ రోప్ క్రీడాకారుల కుశుభాకాంక్షలు తెలుపుతూ నంద్యాల జిల్లాలో జంప్ రోప్ పోటీలు



రాష్ట్రా స్థాయి పోటీలు జరగడం ఆనందకరమని జంప్ రోప్ క్రీడలో రాష్ట్రా, జాతీయ మరియు అంతర్జాతీయస్థాయి లో క్రీడాకారులు పాల్గొంటున్నారని అది నాకు చాలా సంతోషం అని నంద్యాలలో కీర్తిశేషులు ఎస్పీవై రెడ్డి కుటుంబం చేస్తున్న అన్నదాన కార్యక్రమం వలన ఈ పోటీలు జరుగుతున్నాయని మరియు మిగతా దాతలు కూడా పెద్ద ఎత్తున సహకరించడం వలన ఈ పోటీలు జరుగుతున్నాయని, ఈ పోటీలకు నేను మా ప్రభుత్వం నుండి సహాయా సహకార లు అందిస్తానని తెలియజేశారు.మరో అతిథి డాక్టర్ రామకృష్ణరెడ్డి మాట్లాడుతూ పిల్లలకు క్రీడభారతి అనే సంస్థ ద్వారా ఎల్లప్పుడూ అన్ని రకాలుగా వారు ఎదుగుదలకు సహకరిస్తామని పిల్లలు ఆటలు ఆడడానికి ముందుకు రావాలని వారు కోరారు. శాంతినికేతన్ విద్యా సంస్థల చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల మానసిక శాఖ ఎదుగుదలకు ఉపయోగపడతాయని క్రీడల కోసం ఎల్లప్పుడూ నేను నా సహాయ సహకారాలు అందిస్తానని వారు తెలియజేశారు.
డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మన దేశంలో క్రీడాకారులు ఒలింపిక్ స్థాయికి ఎదగాలని దానికి తగ్గ కృషిని చేయాలని ఒలింపిక్స్ లోని విజేతల గురించి తెలియజేస్తూ వారిలాగా మన ఎదగాలని వారు తెలియజేశారు.
అనంతరం ముఖ్య అతిథి మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారిని సత్కరించుకోవడం జరిగింది.

# ఖండాంతరాలు దాటిన
## నంద్యాల శ్రీ జగజ్జననీ అమ్మవారి పూజలు.
### -అమెరికా భక్తులు అమ్మవారికి పుట్టింటి పట్టుచీర, సారే సమర్పన.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా 29: నంద్యాల పట్టణంలో వెలసిన జిల్లా, రాష్ట్రం, దేశ సరిహద్దులు ధాటి విదేశాలలోని భక్తుల కోర్కెలు తీరుస్తున్న శ్రీజగజ్జననీ అమ్మవారికి ఆషాడ మాసం పుట్టింటి పట్టుచీర, సారే సమర్పిస్తూ ప్రతిరోజూ వైభవంగా పూజలు జరుగుతున్నాయి.సోమవారం అమెరికా, గుంటూరు, ఒంగోలు, వినుకొండ, ప్రొద్దుటూరు, ఆళ్లగడ్డ, విజయవాడ, కర్నూలు నుంచి భక్తులు తరలివచ్చి శ్రీ జగజ్జనని అమ్మవారికి పుట్టింటి పట్టుచీర సారె సమర్పించారు. విధేశీ మహిళా భక్తులు తెలుగు సంప్రదాయం పద్ధతిలో శ్రీ జగజ్జననీ అమ్మవారికి విశేష పూజలు చేసి తమ మొక్కలు తీర్చుకున్నారు. శ్రీ దుర్గా ఫ్రెండ్స్ యూనిట్ సభ్యులు భక్తులకు ఆలయ ప్రాంగణంలో వసతి, భోజనం ఏర్పాట్లు చేశారు.

## కేంద్రమంత్రులతో సమావేశమైన
## ఎంపీ డా. బైరెడ్డి శబరి

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 29:
ఆంధ్రప్రదేశ్ లోని సమస్యలు పరిష్కరించాలని, రాయలసీమ లో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపాలని, నంద్యాల పార్లమెంట్ పరిధిలో బొగ్గు ఆధారిత పరిశ్రమలు నెలకొల్పాలని, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రం జిల్లా కేంద్రమైన నంద్యాలలో ఏర్పాటు చేయాలని తదితర సమస్యలపై సోమవారం కేంద్ర స్కిల్ డెవలప్మెంట్ శాఖ మంత్రి జయంత్



చౌదరి, సింగరేణి బొగ్గుగనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి లను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యుటీ ఫ్లోర్ లీడర్ డా. బైరెడ్డి శబరి మర్యాద పూర్వకంగా కలిసి సమస్యల వినతి పత్రాలు అందించారు. ఇద్దరు కేంద్ర మంత్రులు సమస్యల పరిస్కారానికి సానుకూలంగా స్పందించినట్లు నంద్యాల ఎంపీ డా. బైరెడ్డి శబరి తెలిపారు.

# జిల్లా పోలీసు "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ"
# కార్యక్రమానికి 110 ఫిర్యాదులు

### -ఫిర్యాదులు పునరావృతం కాకుండా చట్ట పరిధిలో పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు.
### -జిల్లా ఎస్పీ. అధిరాజ్ సింగ్ రాణా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 29:
నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 110 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం




కాకుండా చూడాలని , ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యాక్రమంలో సివిల్ తగాదాలు,కుటుంబ కలహాలు,అన్నదమ్ముల ఆస్థి పంపకాలలో మనస్పర్ధలు మొదలగునవి ఉన్నాయి.
మా ఇంటికి వెళ్లేదారికి మరియు అందరూ నడిచే దారిలో బండలు అడ్డంపెట్టి ,గోడ కట్టి మమ్మల్ని సుబ్రహ్మణ్యం ప్రతాప్ రాజశేఖర్ శ్రీనివాసులు శివయ్య శంకర్ వారి కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని నాకు న్యాయం చేయండని శిరివెళ్ల గ్రామానికి చెందిన బి.సంటెన్న జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.కొంతకాలంగా శివరామి అనే వ్యక్తి నాకు పరిచయం ఏర్పడినాడు.ఒకరోజు నా కారును బయటికి తీసుకువెళ్తాను అని చెప్పి తీసుకుని వెళ్లి 30 రోజులు అవుతున్న తీసుకొని రాలేదు నా కారుకు ఉన్న కార్ ట్రాకర్ ను బాపట్లలో తొలగించినట్లు చివరి లొకేషన్ చూపిస్తుంది. నా వెహికల్ ఎక్కడ ఉందో తెలియడం లేదు అతని వద్దనుండి నా కారు ఇప్పించి నాకు న్యాయం చేయండని నంద్యాల టౌన్ అయ్యాలూరుకు చెందిన మీరా దినేష్ రెడ్డి జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు.2020 సంవత్సరంలో నాకు ఆకుమల్ల. అబిద్ తో వివాహం జరిగింది. నాకు ఇద్దరు ఆడపిల్లలు సంతానం కొద్ది రోజుల నుండి అదనపు కట్నం తీసుకురావాలని నన్ను శారీరకంగా మానసికంగా హింసిస్తున్నాడని అదనపు కట్నం తెస్తేనే ఇంట్లోకి రావాలని నన్ను ఇంటి నుండి గెంటివేశాడు .కావున నా యందు దయవుంచి నాకు న్యాయం చేయండని శిరివెళ్ల గ్రామానికి చెందిన కరిష్మా జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రవీంద్ర పాల్గొన్నారు.

# కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాతో సమావేశమైన
## పార్లమెంట్ సభ్యురాలు డా. బైరెడ్డి శబరి



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 29:నంద్యాల జిల్లా పరిధిలోని సమస్యలు పరిష్కరించాలని సోమవారం కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డా. బైరెడ్డి శబరి కోరారు.నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గంలోని సవాళ్లు, సమస్యలు కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్లారు. శబరి తెలిపిన సమస్యలు పరిష్కరించి నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి.తనవంతు సహకారం అందిస్తానని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.

# ప్రజా సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వండి.
### -పిజిఆర్ఎస్ కు 171 ఫిర్యాదులు. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

ఆంధ్ర ప్రగతి నంద్యాల,జూలై 29: ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి స్వీకరించిన ప్రతి ఫిర్యాదును తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ. పద్మజ, జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలోని క్షేత్రస్థాయి సిబ్బంది తాసిల్దారు, ఎంపీడీఓల కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలోని సిబ్బంది ఆర్డిఓ కార్యాలయాలలో కచ్చితంగా హాజరై ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలన్నారు. అర్జీదారులకు ఇప్పటికీ తప్పుడు ఎండార్స్మెంట్లు ఇస్తున్నారని ఉన్న



సమస్యను ప్రాపర్ గా ఎందుకు రిప్లై ఇవ్వలేక పోతున్నారన్నారు. ఇష్టానుసారంగా అర్జిదారులకు ఎండార్స్మెంట్లు ఇస్తే భవిష్యత్తులో తీవ్ర కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రతి నియోజకవర్గానికి, మండలానికి స్పెషల్ అధికారులను నియమించి అభివృద్ధిని పర్యవేక్షిస్తామన్నారు. ప్రజల కోసం పెట్టిన గ్రీవెన్స్ రోజు సిబ్బందికి ఎలాంటి సెలవులు మంజూరు చేయబడవని ఆమె స్పష్టం చేశారు.
1) నంద్యాల మండలం పాలూరు గ్రామానికి చెందిన పుల్లయ్య విజయ గ్రామ సంఘంలో వీ.ఓ.ఎ గా విధులు నిర్వర్తిస్తున్నానని... డిఆర్డిఎ - సెర్ప్ ఎపిఎం గారు నిబంధనలకు వ్యతిరేకంగా ఆన్లైన్ లో విఏఓ ల పేర్లు మార్చి విధుల నుండి తొలగించారని ఎపిఎం గారి మీద చర్యలు తీసుకొని నా ఉద్యోగం ఉండేలా చేయమని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.
2)ఆత్మకూరు మండలం కరివేన గ్రామానికి చెందిన కృష్ణమ్మ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మాధవి పొదుపు గ్రూప్ ద్వారా తొమ్మిది సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన పథకం క్రింద మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు అందిస్తున్నానని... నన్ను విధుల నుండి తొలగించాలనుకుంటున్నారని విధులలో కొనసాగించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.
3) నందికొట్కూరు మండలం మల్యాల గ్రామ కాపురస్తురాలు బత్తుల లక్ష్మి తణుకు గ్రామంలో సర్వే నంబర్ 172 లో 2.50 ఎకరాల భూమిని 30 సంవత్సరాల నుండి సాగు చేస్తున్నానని... సంబంధిత భూమికి డి పట్టా లేదని, ఆన్లైన్లో డిపట్టా, పాస్ పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.
ఇంకా ఈ కార్యక్రమంలో 171 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## ఎరువులు,పురుగు మందుల దుకాణాల తనిఖీ




ఆంధ్ర ప్రగతి మహానంది, జూలై 29:మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి బి. నాగేశ్వర రెడ్డి సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి డీలరు స్టాక్ రిజిస్టర్ లో ఎరువులు మరియు పురుగుమందుల వివరాలను ఏ రోజుకారోజు రికార్డు చేయాలన్నారు.నిషేధిత గడ్డి మందు గ్లైఫోసేటు ఫార్ములేషన్స్ ను అమ్మ రాదని హెచ్చరించారు. క్యాన్సర్ రోగానికి కారణమయ్యే గ్లైఫోసేటు గడ్డి మందును రైతులు కూడా కొనుగోలు చేయవద్దని,డీలర్లు రైతులకు తప్పకుండా పురుగుమందులు, ఎరువులకు సంబంధించిన బిల్లులు ఇవ్వాలని, అదేవిధంగా రైతులు కూడా ఖచ్చితంగా బిల్లును తీసుకోవాలని అన్నారు. ఎరువులను తప్పకుండా ఈ పాస్ మిషన్ ద్వారానే ఇవ్వాలని, డీలర్లను హెచ్చరించారు. డీలర్లు నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు చేపడితే, ఎరువులు మరియు పురుగుమందుల నియంత్రణ చట్టం ప్రకారం వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వరద జలాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోండి

## -సాగునీటి ప్రాజెక్టులన్నింటిని తక్షణమే నింపండి. -తక్షణ మరమ్మతులకు 20 కోట్ల మంజూరుకు ప్రతిపాదనలు.

## -జిల్లా మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డిలు




ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 29:
కృష్ణా, తుంగభద్ర నదుల నుండి వచ్చే వరద జలాలను పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనములు, మౌలిక వసతుల సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రివర్యులు బిసి జనార్దన్ రెడ్డిలు జల వనరుల ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా నీటిపారుదల సలహా మండలి సమావేశం జరిగింది, రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, డోన్, పాణ్యం, ఆత్మకూరు, నందికొట్కూరు శాసనసభ్యులు జయ సూర్య ప్రకాష్ రెడ్డి, గౌరు చరిత, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గిత్త జయ సూర్య, కడప జిల్లా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులు, జమ్మలమడుగు శాసన సభ్యులు అది నారాయణ రెడ్డి, నంద్యాల జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్, కడప జేసీ అధితిసింగ్, నంద్యాల సాగు నీటి సంఘాల నాయకులు, రైతులు, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా, తుంగభద్ర నదుల నుండి భారీ ఎత్తున వరద ప్రవాహాలు కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులన్నీ నీటితో నింపేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులు ఆదేశించారు. శ్రీశైల జలాశయ వెనుక జలాలను సమర్ధవంతంగా వినియోగించుకునేందుకు తెలుగంగ, ఎస్ఆర్బిసి, కేసి కాలువ, హెచ్ ఎన్ ఎస్ ఎస్, చిన్న నీటి వనరులు, తదితర ప్రాజెక్టులు నిర్దేశించిన సామర్ధ్యంతో ప్రవహించేందుకు తక్షణ మరమ్మత్తులకు అత్యవసరమైన నిధుల కేటాయింపు ప్రతిపాదనలను ఇవ్వాలని జలవరుల శాఖ అధికారులను ఆదేశించారు. కాలువల ద్వార నీటి ప్రవాహాలకు కావలసిన అనుమతులను ప్రభుత్వం నుండి వెంటనే ఇప్పించేందుకు తాము కృషి చేస్తామని మంత్రులు తెలిపారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 55 వేల క్యూసెక్కులు డ్రా చేసుకునేందుకు తీసుకోవాలని మంత్రులు ఆదేశించారు. నదుల అనుసంధానం చేయడం ద్వారా ప్రతి ఎకరాకు నీళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున కృషి చేస్తుందన్నారు. రైతుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా ముఖ్యమంత్రి గారితో సంప్రదించి చర్యలు తీసుకుంటామన్నారు.

డోన్ శాసనసభ్యులు జయసుర ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తరహాలోనే వరద జలాలను వృధా చేయకుండా డ్రా చేసి ప్రాజెక్టులను నింపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.
ఆత్మకూర్ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సిద్దాపురం, శివ భాష్యం, బానకచర్ల నుండి కాలువల ద్వారా వెళ్లే ప్రవాహాల తూములు, స్లూఈస్ ల మరమ్మతులకు వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రులను కోరారు.పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత మాట్లాడుతూ కేసీ కెనాల్ చివరి ఆయకట్టు వరకు నీరు అందించేందుకు వెలగమన్ డ్యాం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రులను కోరారు.నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య మాట్లాడుతూ కెసి కెనాల్ 0 నుండి 130 కిలోమీటర్ల వరకు మరమ్మతులు చేపట్టి స్థిరీకరించిన ఆయకట్టుకు నీరు అందించాలని మంత్రులను కోరారు.ఈ కార్యక్రమంలో కర్నూలు, నంద్యాల జిల్లాల ఇరిగేషన్ ఎస్సీలు రెడ్డి శేఖర్ రెడ్డి, వెంకటరమణ, ఆర్డీవోలు మల్లికార్జున రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ఎం దాసు, అన్ని సాగు నీటి ప్రాజెక్టుల ఈఈ లు, డిఈ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

1.2024-25 సంవత్సరానికి ఖరీఫ్ పంటలకు గాను తెలుగు పథకం కింద ఆగస్టు ఒకటో తేదీ నుండి 1000 క్యూసెక్కుల నీటిని వరి నాట్ల కొరకు నీటిని విడుదల చేస్తూ. రోజురోజుకు పెంచుకుంటూ స్థిరీకరించి ఆయకట్టుకు నీటిని విడుదల చేసేందుకు తీర్మానించారు.
2.ఎస్సార్ బీసీ కాలువ ద్వారా ఆగస్టు ఒకటి నుండి లక్ష 13 వేల ఎకరాలకు నీరు ఇవ్వాలని తీర్మానించారు.
3.కేసీ కాలువ కింద 1,75,388 ఎకరాలకు నీరు ఇవ్వాలని తీర్మానించారు.
4.శివ భాష్యం ప్రాజెక్టు కింద 8 వేల ఎకరాలకు ప్రాజెక్టులో నీరు చేరిన వెంటనే విడుదల చేసేందుకు తీర్మానించారు
5.కృష్ణ యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలని తీర్మానించారు.
6.తుంగభద్ర నదిపై గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.
జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ శాసనసభ్యులు, రైతులు, సాగునీటి సంఘాల సభ్యులు మంత్రులు తీర్మానించిన అంశాలను ప్రభుత్వానికి పంపించి తక్షణ చర్యలు చేపడతామని తెలిపారు. పోతిరెడ్డిపాడు రెడ్ రెగ్యులేటర్ ద్వారా అన్ని రిజర్వాయర్లను నింపేందుకు సంబంధిత అధికారులతో పర్యవేక్షిస్తానన్నారు.

# ఘనంగా ఏపీయూడబ్ల్యూజే విశాఖ జిల్లా మహాసభలు

## సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజుకు సత్కారం




ఆంధ్ర ప్రగతి విశాఖపట్నం, జూలై 29: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ విశాఖపట్నం జిల్లా మహాసభలు గోపాలపట్నంలోని కుమారి కల్యాణ మండపంలో సోమవారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావును యూనియన్ నాయకులు, సభ్యులు సత్కరించారు. 2001-02 సంవత్సరాల్లో నిమ్మరాజు విశాఖలో ఆంధ్రభూమి బ్యూరో చీఫ్ గా పనిచేశారు. అదేకాలంలో యూనియన్ ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శిగా, అక్రెడిటేషన్ కమిటీ సభ్యునిగా బాధ్యతలు నిర్వర్తించారు. యూనియన్ సీనియర్ నేత ఎం.ఆర్.ఎన్ వర్మ కన్వీనర్ గా విశాఖ అర్బన్ కమిటీని ఏర్పాటు చేసి, అప్పట్లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్ట్స్, నాన్ జర్నలిస్ట్స్ ఇళ్లస్థలాల సమస్యలను నాటి జాయింట్ కలెక్టర్ ఎం.టి.కృష్ణబాబు దృష్టికి తీసుకెళ్లి, కొంతమేర పరిష్కారానికి కృషి చేశారు. జర్నలిస్టులపై దాడులు జరిగినపుడు అప్పటి నగర పోలీస్ కమిషనర్ ఎ.కె ఖాన్ దృష్టికి తీసుకెళ్లి దోషులకు శిక్షపడేలా చేశారు. ఆంధ్రజ్యోతి పత్రిక మూతబడిన సందర్భంలో జర్నలిస్టులు, ఉద్యోగులకు మద్దతుగా ర్యాలీలు, ధర్నాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాడు ఆంధ్రభూమిలో నిమ్మ రాజుతో కలిసి పనిచేసిన, నాడు కొత్తగా నియమితులై నేడు వివిధ పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు పలువురు నాటి మధుర జ్ఞాపకాలను ఓసారి మననం చేసుకుంటూ చలపతిరావును అభినందించారు. రాష్ట్ర సమాచార శాఖ ప్రస్తుత అదనపు డైరెక్టర్ శ్రీమతి ఎల్.స్వర్ణలత నాడు డిప్యూటీ డైరెక్టర్ గా జర్నలిస్టు మిత్రులకు ఎంతో తోడ్పాటు అందించారని ఈ సందర్భంగా పలువురు కృతజ్ఞతలు ప్రకటించారు.ఈ మహాసభల్లో ఐజేయు కార్యదర్శి డి.సోమసుందర్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ఐజేయు కార్యవర్గ సభ్యుడు, సామ్నా రాష్ట్ర అధ్యక్షుడు నల్లి ధర్మారావు, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్షుడు ఏచూరి శివ, సీనియర్ నేత ఎం.ఆర్.ఎన్ వర్మ, జిల్లా మాజీ అధ్యక్షుడు కే రాము, విశాఖ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.రామచంద్రరావు, కె.చంద్రమోహన్, కోశాధికారి కిల్లి ప్రకాశరావు, స్థానిక నాయకులు వాల్మీకి నాగరాజు, డి.హరనాథ్, జి.అచ్యుతరావు, కె.చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీకి వెళ్లి పోరాడడం మీకు చేతకాదు

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 29:
జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి వచ్చి చంద్రబాబును నిలదీయాలని తాను చెబితే... అది చంద్రబాబుకు కొమ్ముకాసినట్టు మీకు అనిపిస్తోందా? అంటూ ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. మీ మూర?త్వానికి మిమ్మల్ని మ్యూజియంలో పెట్టాలి... అద్దంలో చూసుకోమని చెప్పింది అందుకే... మీకు చంద్రబాబు పిచ్చి పట్టుకుంది... అద్దంలో ఇప్పుడు కూడా మీకు చంద్రబాబే కనిపిస్తున్నట్టుంది అంటూ షర్మిల ఎద్దేవా చేశారు. వైసీపీలో వైఎస్సార్ ను, విజయమ్మను అవమానించినవారే పెద్దవాళ్లుగా చెలామణీ అవుతున్నారు కదా. వైయస్సార్సీపిలో వైయస్సార్ ని ఎప్పుడో వెళ్లగొట్టారు... ఇప్పుడు ఉన్నది కేవలం వై అంటే వైవీ సుబ్బారెడ్డి, ఎస్ అంటే సాయిరెడ్డి, ఆర్ అంటే రామకృష్ణారెడ్డి మాత్రమే. వైఎస్సార్ లాగా అసెంబ్లీలో పోరాడడం మీకు చేతకాదులే... మీకు మీడియా పాయింటే ఎక్కువ. మీ వ్యక్తిగత ప్రయోజనాల కోసం శరీరంలో అణువణువు పిరికితనం పెట్టుకున్న మీరు బీజేపీతో అక్రమసంబంధం పెట్టుకున్నారు. వైఎస్సార్ ను వ్యతిరేకించిన బీజేపీకి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారు... మీ అహంకారమే మీ పతనానికి కారణం" అంటూ షర్మిల నిప్పులు చెరిగారు.

# అమరజీవుల ఆశయ సాధనకై ఉద్యమిద్దాం

## -సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ. జిల్లా నాయకుడు గాలి రవిరాజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 29:
చారుమజుందార్ 52 వ వర్ధంతి, సందర్భంగా సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు నంద్యాల పట్టణంలో చారుమజుందారు 50 వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం గాలి రవిరాజ్ మాట్లాడుతూ విప్లవ కమ్యూనిస్ట్ ఉద్యమంలో మేరు శిఖరమైన చారుమజుందారు అమరులైనా ఈరోజు చారిత్రక ప్రాధాన్యం కలిగిన రోజుగా నిలిచి పోయిందన్నారు మనువాద ఫాసిస్ట్ పాలకుల దూర్మార్గ పాలనకు దేశవ్యాప్తంగా ప్రజా స్వామ్య శక్తులతో కలిసి పోరాడాలని ఆయన అన్నారు సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ ప్రజా ఉద్యమ నిర్మాణంలో బలమైన శక్తిగా ఏర్పడి ప్రజల ఆమోదం పొందగలిగిన పార్టీ గా నిలపాలని నూతన పరిస్థితులలో నూతన అనుభవాలతో పురోగమించ గలగడమే విప్లవ స్రవంతుల విబేధాలలకు పరిష్కార మార్గం అవుతుందాన్నారు ఇప్పుడు వున్నా ప్రజా స్వామ్య శక్తులతో అక్రమ దూర్మాగ అన్యాయ పాలనకు వ్యతిరేకంగా పోరాడడమే మన తక్షణ కర్తవ్యం అన్నారు ఈరోజు చారుమాజుందార్ అమర వీరులను స్మరించడమంటే మనువాద ఫాసిస్ట్ కార్పొరేట్ పాలకులకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్య పరచాలన్నారు.

# హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి.

## -మెస్,కాస్మోటిక్ చార్జీలు పెంచాలి. -శిథిలావాస్తలో హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి.

## -ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయ్.



ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జూలై 29:
నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ హాస్టల్లో తక్షణమే మౌలిక వసతులను కల్పించాలని, శిథిలావస్థలో ఉన్నటువంటి హాస్టల్లకు తక్షణమే మరమ్మత్తులు చేయించాలని, సొంత భవనాలు లేనటువంటి హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించి ఇవ్వాలని, ఖాళీగా ఉన్నటువంటి వార్డెన్,కుక్ కమాటి, స్కావెంజర్, ఏఎన్ఎం పోస్టులను కూడా తక్షణమే భర్తీ చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను కాస్మోటిక్ చార్జీలను పెంచాలని, గత ప్రభుత్వం నుండి ఇప్పటివరకు పెండింగ్లో ఉన్నటువంటి హాస్టల్ విద్యార్థుల మెస్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హాస్టల్ నిద్ర కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించేందుకు ఆగస్టు-5 వరకు హాస్టల్ నిద్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆగష్టు-6 న అన్ని జిల్లాల కలెక్టరేట్ల వద్ద శాంతియుత నిరసన తెలియజేసి వినతి పత్రాలు అందజేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వినోద్ తరుణ్, ఉరుకుంద అజయ్ జస్వంత్ రెడ్డి మరియు హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించడమే టిడిపి లక్ష్యం




ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 29:
నంద్యాల స్థానిక టిడిపి కార్యాలయం నందు నిర్వహించిన మన ఊరు మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కి ప్రజలు తమ సమస్యలను తెలుపుకుంటూ అర్జీలను సమర్పించారు వెంటనే స్పందించిన ఫరూక్ గారు అధికారులకు ఫోన్ ద్వారా సమస్యను పరిష్కరించాలని తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను పరిష్కరించడమే టిడిపి లక్ష్యమని .. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలని పరిష్కరించడమే టిడిపి లక్ష్యమని అన్నారు . అందులో భాగంగానే నంద్యాల నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించాలని అధికారులకు తగిన సూచనలు చేశారని అలాగే కార్యాలయానికి వినతులతో విచ్చేసిన ప్రజలకు సానుకూలంగా స్పందిస్తూ వారి సమస్యలను వింటూ వెంటనే అధికారులకు తెలియజేస్తూ సమస్యలను పరిష్కరించాలని తెలియజేశారు.